ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disitrcts

సంపుటి - 03 సంచిక -2 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 26 ఏప్రిల్ 2026

## ఎమ్మెల్సీలకు గవర్నర్ ఆమోదం

**అజహారుద్దీన్, కోదండరామ్‌కు ఊరట**

**త్వరలో విడుదల కానున్న గెజిట్**



**హైదరాబాద్ ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. ఏడాది క్రితం పంపిన ఫైల్‌కు గవర్నర్ తాజాగా ఆమోద ముద్ర వేశారు. ఇందుకు సంబంధించి త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. దీంతో తెలంగాణలో గవర్నర్ కోటాలోని నామినేటెడ్ ఎమ్మెల్సీల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చింది. గత ప్రభుత్వం నుంచి సాగుతున్న ఉత్కంఠకు స్వస్తి పలుకుతూ, గవర్నర్ కోటాలో ఇద్దరు కీలక నేతలకు లైన్ క్లియర్ అయింది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ ను ప్రత్యేకంగా కలిసి, ఈ రెండు**మిగతాది 2లో...**





## అందరికోసం పనిచేస్తా..!



## కవిత కొత్త పార్టీ.. తెలంగాణ రాష్ట్ర సేన

**తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం**

**నా చెమటను చిందించి..పోరాటం చేశా**

**సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు**

**తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు**

**మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం**

**పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు**

**అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా**

**పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత**

**హైదరాబాద్ ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు.**మిగతాది 2లో...**

## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు ఉండవు

**యుద్ధం ముగింపునకు డిమాండ్లు ఇవే**

**ఇరాన్ జాబితా అందజేత**

**పాక్ అధికారులతోఇరాన్ విదేశాంగమంత్రి అరాగ్చీ భేటీ**

**చర్చల కోసం పాక్‌కు వెళ్లొద్దు : అమెరికా ప్రతినిధులకు ట్రంప్ ఆదేశం**



**ఇస్లామాబాద్ : ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శనివారం పాకిస్తాన్ అధికారులతో ఇస్లామబాద్‌లో సమావేశమయ్యారు. మరోవైపు ఇరాన్‌తో శాంతి చర్చల నిమిత్తం అమెరికా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్‌నర్ ఇస్లామాబాద్ చేరుకుంటు న్నారు. చర్చలలో పురోగతి కన్పిస్తే అమెరికా ఉపా ధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఇస్లామాబాద్ వస్తారు. అయితే అమెరికాతో ప్రత్యక్ష చర్చల ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖై స్పష్టం చేశారు. యుద్ధం ముగించాలంటే ప్రతిపాదిత డిమాండ్లు పరిష్కరించాల్సిందేనని ఇరాన్ స్పష్టం చేసింది. వారిచ్చిన అభిప్రాయాలు, **మిగతాది 2లో...**

## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

**మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ**

**పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ**

**పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ**



**హైదరాబాదఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ**మిగతాది 2లో...**

## హైకోర్టుకు తొలి మహిళా సిజె

**జస్టిస్ లీసా గిల్‌తో ప్రమాణం చేయించిన గవర్నర్**






**అమరావతి :ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర హైకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు.**మిగతాది 2లో...**

## పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

**తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం**

**పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు**



2లో.

## ఎపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

**సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు**





2లో.

## వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు రిమాండ్

**14 రోజుల రిమాండ్ విధించిన కాకినాడ మొబైల్ కోర్టు**

**రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్న పోలీసులు**

**అమరావతి :ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. సాక్షులను బెదిరించిన ఆరోపణలపై నిన్న అరెస్టయిన ఆయనకు







## 47 మంది మావోల లొంగుబాటు

**హైదరాబాద్‌లో 47 మంది మావోయిస్టుల సామూహిక లొంగుబాటు**

**డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఆయుధాలు అప్పగించిన మావోలు**

**లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే**

**ఆయుధాలు వీడి జనజీవనంలోకి రావాలని డీజీపీ పిలుపు**

**హైదరాబాద్ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా 47 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. ఈ సందర్భంగా వారు 34 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.**మిగతాది 2లో...**

## సంస్కరణలే సంక్షేమం



### ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ అవార్డు కార్యక్రమంలో చంద్రబాబు



**సంస్కరణలకు అనుగుణంగానే విజన్-2020 అమలు**

**సంస్కరణలకు ముందు..తరవాత దేశాన్ని అధ్యయనం చేశా**

**టెక్నాలజీని అందుపుచ్చుకోవడంతోనే ఫలితాలు**

**పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం**

**ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్**

**టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ అవార్డు అందుకోవడం ఆనందం**

**దీంతో ఎపికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం**

**ముంబై,ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం. ఈ పథకం ఓ గేమ్ ఛేంజర్. లక్షమంది మార్గదర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత చాలా ముఖ్యం. అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా**మిగతాది 2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No. /2023/67888



# అందరికోసం పనిచేస్తా..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా.



జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# అమెరికాతో ప్రత్యక్ష చర్చలు ఉండవు

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళనలను పాకిస్తాన్ ద్వారా అమెరికాకు చేరవేస్తామని ఆయన చెప్పారు. చర్చలపై ఇరాన్, అమెరికా పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తుండడంతో గందరగోళం నెలకొంది. అసలు శాంతి చర్చలు జరుగుతాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చర్చల విషయంలో ఇరాన్ వైపు నుంచి 'కొంత పురోగతి' కన్పిస్తోందని శ్వేతసౌధం చెబుతోంది. అమెరికా డిమాండ్లను నెరవేర్చే విషయంలో ఇరాన్ తమకు ఓ ఆఫర్ ఇస్తుందని చెబుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ వివరాలు మాత్రం తెలియవని అంటున్నారు. ఇరాన్ ఆఫర్‌ను పరిశీలి స్తామని ఆయన చెప్పారు. యురేనియం శుద్ధి కార్యక్ర మానికి ఇరాన్ స్వస్తి చెప్పాల్సి ఉంటుందని, హోర్ముజ్ జలసంధిలో నౌకలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేం దుకు వీలు కల్పించాలని, అప్పుడే ఒప్పందం సాధ్యప డుతుందని స్పష్టం చేశారు. కాగా అమెరికాతో ప్రత్యక్ష చర్చలు జరిపే అంశం తమ ఎజెండాలోనే లేదని ఇరాన్ మీడియా కుండబద్దలు కొట్టింది. పాకిస్తాన్ పర్యటనలో అరాఘ్చీ 'అణు చర్చలు' జరపబోరని, కేవలం ద్వైపాక్షిక అంశాలనే ప్రస్తావిస్తారని ఇరాన్ జాతీయ భద్రతా కమిటీ అధిపతి ఇబ్రహిం అజిజి తెలిపారు. అరాఘ్చీ తన పర్యటనలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక దళాల ప్రధానాధికారి అశిం మునీర్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. ఇదిలావుండగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ ఇరాన్, అమెరికా మధ్య రెండో విడత చర్చల కోసం పాకిస్తాన్ తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఇరు పక్షాలను చర్చల వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు తెర వెనుక ప్రయత్నాలు చేస్తోంది.

**చైనా చమురు రిఫైనరీపై ట్రంప్ ఆంక్షలు**

చైనాకు చెందిన ఓ ప్రధాన చమురు శుద్ధి కర్మాగారంపై ట్రంప్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఇరాన్ చమురును రవాణా చేస్తున్నాయన్న కారణం తో నలభై షిప్పింగ్ కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్ష లు విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌తో వ్యాపారం చేసే కంపెనీలు, దేశాలపై సెకండరీ ఆంక్షలు విధిస్తానంటూ ట్రంప్ ప్రభుత్వం ఇదివరకే హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌కు కీలక ఆదాయ వనరుగా ఉన్న చమురు ఎగుమతులను అడ్డుకోవాలన్న అమెరికా ప్రభుత్వ ప్రణాళికలో ఈ ఆంక్షలు భాగమేనని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. అంతర్జాతీయ ఇంధన సరఫరాలకు కీలకంగా ఉన్న హోర్ముజ్ జలసంధిని అమెరికా ఇప్ప టికే దిగ్బంధించిన విషయం తెలిసిందే. అమెరికా, చైనా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, జిన్‌పింగ్ మధ్య కొద్ది వారాలలో బీజింగ్‌లో చర్చలు జరగనున్న తరుణంలో ఈ ఆంక్షలు అమలులోకి రావడం గమనార్హం.


తాజాగా అమెరికా ఆంక్షలకు గురైన వాటిలోడ ఓడరేవు నగరమైన డాలియన్‌లోని హెంగ్లీ పెట్రో కెమికల్ కేంద్రం ఉంది. ఇది రోజుకు సుమారు నాలు గు లక్షల బ్యారల్స్ ముడి చమురును ప్రాసెస్ చేస్తుం ది. చైనాలోని అతి పెద్ద స్వతంత్ర రిఫైనరీలలో ఇది ఒకటి. హెంగ్లీకి 2023 నుంచి ఇరాన్ ముడి చమురు నౌకలు వస్తున్నాయని అమెరికా ఆర్థికశాఖ తెలిపింది. ఇది ఇరాన్ సైన్యానికి వందల మిలియన్ల ఆదాయాన్ని సమకూర్చిందని ఆరోపించింది. ఓ ఇరాన్ వ్యతిరేక గ్రూప్ ప్రకారం టెహ్రాన్ చమురును కొనుగోలు చేస్తు న్న అనేక చైనా కేంద్రాలలో హెంగ్లీ ఒకటి. ఇరాన్ తన చమురును అంతర్జాతీయ మార్కె ట్లకు తరలించేం దుకు నౌకలు, మధ్యవర్తులు, కొనుగోలుదారులపై ఆధారపడుతోందని, వారందరి నెట్‌వర్క్ పైన ఉచ్చు బిగిస్తామని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు.

ఇరాన్‌తో వ్యాపారంచేస్తే సెకండరీ ఆంక్షలు విధి స్తామంటూ అమెరికా ఆర్థికశాఖ ఈ నెల ప్రారంభం లో చైనా, హాంగ్‌కాంగ్, యూఏఈ, ఒమన్ దేశాల లోని ఆర్థిక సంస్థలకు లేఖలు రాసింది. ఆయా దేశా లు ఇరాన్ చట్టవిరుద్ధ కార్యకలాపాలను అనుమతిస్తు న్నాయని ఆరోపించింది. ఇరాన్ చమురును కొను గోలు చేస్తేడఇరాన్ సొమ్ము మీ బ్యాంకులకు చేరితే సెకండరీ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నా మని బెస్సెంట్ ఈ నెల 15న విలేకరుల సమావేశం లో ఆయా దేశాలకు సంకేతాలు పంపారు. పర్షియన్ గల్ఫ్‌లో చమురు, సహజవాయువు నౌకల రవాణాకు అంతరాయం ఏర్పడుతుండడంతో అంత ర్జాతీయ ఇంధన వాణిజ్యం తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొం టోంది. ఈ పరిస్థితులలో అమెరికా విధిం చిన ఆంక్షల కారణంగా చమురు ధరలు పెరిగే అవకాశం ఉంది.

# సంస్కరణలే సంక్షేమం

మొదటిపేజీ తరువాయి

మారుతుందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా



రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వహణ పక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చని. కానీ భవిష్యత్తులో జనాభాను సాధించలేమని చెప్పుకొచ్చారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5 శాతం మాత్రమే ఉందని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయించా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

### తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం

### పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు

**అమరావతి :ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పదిశాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

# ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

# 47 మంది మావోల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారని అధికారులు తెలిపారు.
తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ కగార్' పేరుతో గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్ బలగాలు చేపట్టిన ముమ్మర కూంబింగ్ ఆపరేషన్ల వల్లే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసుల నిఘా పెరగడం, సాయుధ పోరాటంపై విరక్తి చెందడంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ సామూహిక లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు దాదాపుగా ముగిసినట్లేనని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమానికి ఇది గట్టి దెబ్బగా పరిగణిస్తున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ... ఇంత పెద్ద సంఖ్యలో మావోలు లొంగిపోయిన చివరి బ్యాచ్ బహుశా ఇదేనని, ఇకపై ఈ స్థాయిలో లొంగిపోవడానికి మావోయిస్టులు కూడా ఎక్కువ మంది లేరని అన్నారు. "హింస ద్వారా ఏ సమస్య పరిష్కారం కాదు. ఆయుధాలు విడిచిపెట్టి జనజీవనంలోకి రావాలి" అని ఇంకా అజ్ఞాతంలో ఉన్న కొద్దిమంది మావోయిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పునరావాసం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే హెల్త్ కార్డుల పంపిణీ ఉంటుందని తెలిపారు.

# ఎమ్మెల్సీలకు గవర్నర్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీలను తప్పనిసరిగా ఆమోదించాలని కోరారు. దీంతో గవర్నర్ ఆ ఫైల్ ను తెప్పించుకొని, పరిశీలించారు. అనంతరం అప్రూవల్ ఇవ్వడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్, సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ అమీర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. కానీ బీఆర్ఎస్ ఈ పేర్లపై కోర్టును ఆశ్రయించింది. దీంతో గవర్నర్ కూడా పెండింగ్ లో పెట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కౌశిక్‌రెడ్డి, శ్రవణ్ దాసోజు పేర్లను ఇదే కోటాలో ప్రతిపాదించగా, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వారిని తిరస్కరించారు. వారు రాజకీయ నేపథ్యం ఉన్నవారని, సేవా,సాంస్కృతిక రంగాలకు చెందిన వారు కాదని గవర్నర్ గతంలో అభ్యంతరం తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌లను ప్రతిపాదించగా, బీఆర్ఎస్ నేతలు దీనిపై కోర్టుకు వెళ్లారు. వారిని ఎమ్మెల్సీగా నియమిస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత 2025 ఆగస్ట్ 30న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే ప్రక్రియను చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, మహమ్మద్ అజహరుద్దీన్ పేర్లను గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వీరి నియామక పైళ్లపై సంతకం చేశారు.

# హైకోర్టుకు తొలి మహిళా సిజె

మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పనిచేశారు. ఆయన పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో జస్టిస్ లీసా గిల్ నూతన సిజెగా నియమితులయ్యారు. విజయవాడ లోని లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమెతో గవర్నరు ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ లీసా గిల్ నవంబరు 17, 1966న చండీగఢ్‌లో జన్మించారు. మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్బాల్ సింగ్ బ్రార్ కుమార్తె ఆమె. పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి బిఎ-ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. పంజాబ్-హర్యానా హైకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. దాదాపు పాతికేళ్లపాటు ప్రాక్టీస్ చేశారు. సివిల్, క్రిమినల్, రెవెన్యూ కేసుల్లో మంచి పేరు సంపాధించారు. చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి చాలాకాలం పాటు ప్రభుత్వ న్యాయవాదిగా, పలు సంస్థలు, కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. 2014 మార్చి 31న పంజాబ్-హర్యానా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తర్వాత శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం ముందుగానే ఆమెను రాష్ట్ర హైకోర్టుకు బదిలీ చేస్తూనే నూతన సిజె కానున్నారని ప్రకటించింది. అడ్వాన్స్ ట్రాన్స్‌ఫర్ పాలసీలో భాగంగా గత మార్చిలోనే రాష్ట్ర హైకోర్టుకు బదిలీపై వచ్చారు. 2028 నవంబరు 16 వరకూ ఆమె హైకోర్టు సిజెగా కొనసాగుతారు. ఆమె ఎన్నో సంచలన తీర్పులను వెలువరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. ప్రమాణ స్వీకారానికి ముందే ఆమెను సిఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా సమావేశమై పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సిజె జస్టిస్ ఠాకూర్‌కు వీడ్కోలు**

ఇప్పటి వరకు సిజెగా పనిచేసిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కు హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. నూతన సిజె జస్టిస్ లీసా గిల్ ప్రసంగిస్తూ, కోర్టుల్లో మౌలిక వసతుల కోసం జస్టిస్ ఠాకూర్ కృషి చేశారని కొనియాడారు. జడ్జిల నివాస సముదాయాలు, కోర్టు భవనాల నిర్మాణాలు కూడా ఆయన హయాంలో ప్రారంభమయ్యాయన్నారు. జ్యుడీషియల్ అకాడమీకి కూడా శంకుస్థాపన జరిగిందన్నారు. చీఫ్ జస్టిస్ ఠాకూర్ భావోద్వేగంతో ప్రసంగించారు. సత్వర న్యాయం అందించాల్సి వుందన్నారు. జస్టిస్ సిటీ ప్రతిపాదన కార్యరూపంలో పెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అనంతరం హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సన్మానించారు.

# ఎపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

### సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు

**అమరావతి :ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డ్ లభించింది. సాంకేతిక వినియోగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా పీఎస్ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్-2026 పురస్కారం దక్కింది. మెరుగైన ప్రజా రవాణా సహా డిజిటల్ సేవల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందుకు గానూ ఈ అరుదైన గౌరవం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా పీఎస్ఈ సమ్మిట్‌లో ఈ అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా ఇతర అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే డిజిటల్ టికెటింగ్, కార్గో సేవల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఇది ఆర్టీసీ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఛాగా.. ఈ ఏడాది జనవరి 16న గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలోనూ జాతీయ పురస్కారం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు డిజిటల్ సేవలను అందించినందుకు గానూ అవార్డ్ దక్కింది. ఢిల్లీలో నాడు జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్(ఐటీ) వై.శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు.

-----

# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు రిమాండ్

మొదటిపేజీ తరువాయి

ఈ ఉదయం కాకినాడ జీజీహెచ్ లో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం పోలీసులు ఈరోజు కాకినాడ మొబైల్ కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో ఆయనకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.
కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో, ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. మరోవైపు నిన్న రాత్రంతా అనంతబాబును సర్పవరం పోలీసులు విచారించారు. విచారణలో పోలీసులకు ఆయన ఏమాత్రం సహకరించలేదని తెలుస్తోంది. పోలీసులు అడిగిన 30 ప్రశ్నలకు గాను కేవలం 6 ప్రశ్నలకు మాత్రమే ఆయన సమాధానాలు ఇచ్చినట్టు సమాచారం. మిగిలిన ప్రశ్నలకు ఆయన స్పందించలేదు.

# మహిళా జాతిని కాపాడుకుందాం

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి



**అనంతపురం జేఎన్టీయూ,ఏప్రిల్ 25,(రిపబ్లిక్ న్యూస్):**

రోజురోజుకు తగ్గిపోతున్న మహిళా నిష్పత్తిని పెంచుకునేందుకు మహిళలే నడుము కట్టాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి పిలుపునిచ్చారు.
అనంతపురం జేఎన్టీయూ వద్దనున్న కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన, శిక్షణ కార్యక్రమంనకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### మాతృ శిశు మరణాలు పెరిగిపోతున్నాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాదికాలంగా అణిచివేతకు గురవుతున్న మహిళల కు రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా లింగ వివక్ష రూపుమాపడానికి మహిళలు నడుము కట్టాలని కోరారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రపంచంలో మన భారతదేశంలోనే ఉందని సమాన హక్కులు సమానాధికారాలు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా లింగ వివక్ష నిర్మూలించ బడుతుందని తెలిపారు. మరి ముఖ్యంగా బాల్యవివాహాల వల్ల కూడా విద్య అవకాశాలు నిలిచిపోవడమే కాక మాతృ శిశు మరణాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. కుటుంబానికి మూల స్తంభమైన ఇల్లాలు ఆరోగ్యం చెనిస్తే కుటుంబ ఆరోగ్యమే నశిస్తుందన్నారు. అందువల్ల విద్యార్థులు ఇప్పటినుండే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేగాక తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గర్భస్థ శిశు లింగ నిర్ధారణ మరియు బాల్యవివాహాల చర్యల పట్ల అప్రమత్తంగా ఉండి వారిని కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లి ఆరోగ్యం కాపాడేందుకు ఆమె శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే కచ్చితంగా 21 సంవత్సరం నిండిన తర్వాత ఆడపిల్లలకు వివాహం చేయాలని బాల్యవివాహాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన కూడా చట్టం ఉందని ఆమె హెచ్చరించారు. 2030 నాటికి భారతదేశాన్ని బాల్యవివాహాల నిర్మూల లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చదువుకు ప్రాధాన్యత అందిస్తే బాల్యవివాహాలు నిర్వహించుటకు అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు ప్రాణనష్టాలు కూడా జరిగే ప్రమాదం ఉందన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడంతో పాటు వ్యక్తిగత వికాసం దెబ్బతింటుందని విద్యార్థులకు హితువు పలికారు. పేదరికం కుటుంబ సమస్యలు మరియు గృహహింస తదితరు లాంటి సామాజిక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

### విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

అనంతరం డెమో నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం యొక్క ప్రాధాన్యత, అలాగే బాల్యవివాహాలు, డ్రగ్స్ వల్ల కలిగే వల్ల జరిగే అనర్థాలను ను గుర్తించి సాటి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథలాజిస్ట్ డా. భవాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీడియా మాస్ అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, హెచ్ ఇ ఓ గంగాధర్ , డిప్యూటీ హెచ్ఈఓ వేణుగోపాల్, మానిటరింగ్ కన్సల్టెంట్ ఆషారాణి, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మాధవి, కేఎస్ఎన్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ నీరజ, రెడ్స్ భానుజా ఎల్ పి ఓ ఐ సి డి ఎస్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**దేవనకొండ ఏప్రిల్ 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు తెర్నేకల్ గ్రామం యొక్క బస్టాండ్ కూడలి నందు చలివేంద్రం ను గత సంవత్సరం నూతనంగా ఉద్యోగాలు సంపాదించిన గ్రామానికి చెందినటువంటి ఉపాధ్యాయులు మరియు కానిస్టేబుల్ ఉద్యోగుల చేతులమీదుగా ప్రారంభం చేయడం జరిగింది . ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు మరియు గ్రామం గుండా ప్రయాణించే వేరే గ్రామాలకు చెందిన ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికై చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు శుద్ధమైన తాగునీటిని ( ఫిల్టర్ వాటర్ ) అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సంఘ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెర్నెకల్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి వెంకప్ప, ఆర్థిక కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు అనిల్ కుమార్, మధుసూదన్, సురేష్, భీమన్న, రామచంద్ర, దినేష్, రంగస్వామి, భానోదయ, మురళి తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిప్పగిరి పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు

## ఎమ్మార్వో మురళీ మోహన్





**చిప్పగిరి, ఏప్రిల్, 25,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు శనివారం పెట్రోల్ బంకుల్లో ఎమ్మార్వో మురళి మోహన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఎమ్మార్వో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామని చిప్పిగిరి లో ఉన్న ఇండియన్ ఆయిల్, హెచ్.పీ పెట్రోల్ బంక్ నందు స్టాక్ రిజిస్టర్లు పెట్రోల్ , డీజిల్ నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించామని, పెట్రోల్ బంకుల్లో డీజిల్ , పెట్రోల్ కొరత లేకుండా అన్ని విధాలుగా ముందస్తు జాతర తీసుకోవాలని, పెట్రోల్ ,డీజిల్, పెద్ద క్యాన్లలో, డ్రమ్ముల్లో పట్టించి బ్లాక్ లో అమ్ముకుంటే శాఖపరమైన చర్యలు ఉంటాయని, పెట్రోల్, డీజిల్ కొరత అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వీరేష్, వీఆర్వో లు గోవిందప్ప, వన్నూరు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం- అవగాహనతోనే నేరాలకు చెక్

## కోడుమూరు నియోజకవర్గంలో మహిళల రక్షణపై ప్రత్యేక కార్యక్రమం







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి అవగాహన ఎంతో కీలకమని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సి. బెలగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రతపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. మహిళలపై జరిగే అన్యాయాలను అరికట్టేందుకు సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం కఠిన చట్టాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎంపీడీఓ ఎం. రాణెమ్మ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు.
ఎంఆర్ఓ వెంకట లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు వినియోగించుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.
కోడుమూరు సీఐ తబ్రేజ్ మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసుల పాత్ర కీలకమని చెప్పారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సి. బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై పోలీసుల అవగాహన





**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 25,కనేకల్లు / అనంతపురం**
రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్లులో మహిళలు, చిన్నారుల భద్రతపై పోలీసు శాఖ విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో చిక్కణ్ణేశ్వర ఫంక్షన్ హాలులో ఈ కార్యక్రమం జరిగింది.మహిళా సంరక్షణ చట్టాలు, స్త్రీలపై జరుగుతున్న నేరాల నివారణపై అధికారులుచేసిన వివరణలకు మహిళలు ఆసక్తిగా స్పందించారు. గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్, శక్తి టీమ్ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. ఇంటి నుంచే ఫిర్యాదులు చేసి సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లే అవకాశం స్త్రీరక్ష పోర్టల్ ద్వారా ఉందని వివరించారు.ఏ సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని మహిళలకు భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలని, తక్షణ సహాయం అందిస్తామని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అందరి భాగస్వామ్యంతో నగర అభివృద్ధి

## కమిషనర్ చల్లా ఓబులేసు

**మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, పచ్చదనం పై దృష్టి**

**సెన్సస్ స్వీయ గణనకు పిలుపు**

**స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజల భాగస్వామ్యం కోరిన కమిషనర్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం మెరుగుదల, పచ్చదనం పెంపు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామని, కార్పొరేషన్ కొత్త కార్యాలయ పనులను త్వరలో పునఃప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్ను ముందస్తుగా చెల్లించే వారికి 5% రాయితీ, బకాయిలను ఒకేసారి చెల్లించే వారికి 50% వడ్డీ రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, సెన్సస్ స్వీయ గణన ప్రక్రియలో పౌరులు చురుకుగా పాల్గొనాలని కోరారు. https://se.census.gov.in–
వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 30 లోపు వివరాలు నమోదు చేసుకోవాలని, మే 1 తర్వాత ఎన్యూమరేటర్ సందర్శన సమయంలో తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభమైందని, https://cf.sbmurban.org/– లింక్ ద్వారా ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కమిషనర్ కోరారు.

# జిల్లా ప్రజలు జనగణన స్వీయ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలి

## ..ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా ప్రజలందరూ జనగణన స్వీయ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు.. జనగణన స్వీయ ఎన్యూమరేషన్ లో భాగంగా ఇటీవల స్వీయ గణన చేసుకున్న ఎంపీ నాగరాజుకు, నగరంలోని ఎంపీ కార్యాలయంలో సహాయ గణాశీక అధికారి శివన్న జనగణన మెమెంటో అందజేశారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జనగణన-2027 ప్రక్రియలో భాగంగా, ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునే స్వీయ ఎన్యుమరేషన్ విధానం అందుబాటులోకి వచ్చిందని, ప్రతి కుటుంబం స్వీయ గణనలో పాల్గొని సరైన పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు

# ఏఐవైఎఫ్ ఆగ్రహం- కర్నూలులో పెట్రోల్ బంక్ ముందు ధర్నా

## నో స్టాక్ బోర్డులతో ప్రజలకు ఇబ్బందులు- బ్లాక్ మార్కెట్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం కర్నూలు నగరంలోని మెడికల్ కాలేజ్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కర్నూలు నగరం సహా జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయితే అధికారులు మాత్రం కొరత లేదంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.
నగరంలోని చాలా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయని, కొన్ని బంకుల్లో మాత్రమే ఇంధనం లభ్యమవుతుండటంతో ప్రజలు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. కొన్ని సందర్భాల్లో గంటల పాటు వేచిచూసినప్పటికీ ఇంధనం దొరకక వాహనాలను తోసుకుంటూ ఇంటికి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ పరిస్థితుల వల్ల డెలివరీ బాయ్స్, ఉద్యోగులకు వెళ్లేవారు, ఆటో డ్రైవర్లు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని పేర్కొన్నారు. ఇంధన కొరత ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతూ, సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడుతోందని తెలిపారు.
జిల్లాలో నిజంగా కొరత లేకపోతే నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు అమ్మే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐవైఎఫ్ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, ఏఐవైఎఫ్ నాయకులు చంటి, కుమార్, రాజేష్, కాసిం, రంజిత్ భాష, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు -దళిత గళ సమ్మేళనం





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రము లో దళితుల మీద జరుగుతున్న దాడులు దాడులను ఎవిదంగా ఎదురు కోవాలి అన్న అంశాలను ఉద్దేశించి రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షులు ు జీ = సుధాకర్ బాబు అధ్యక్షతన తాడేపల్లి సెంట్రల్ ఆఫీస్ నందు జరిగిన కార్యక్రమం నకు పాణ్యం ఎస్ సి సెల్ అధ్యక్షులు యువరాజు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సజ్జల రామకృష్ణా రెడ్డి మాజీ మంత్రులు తానేటి వనిత ఆదిమూలపు సురేష్ నారాయణ స్వామి వీ ్రా గురుమూర్తి గారు పాల్గొని ప్రశశీగించారు

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు
# అనుచరుల దాష్టీకం



టోల్ ప్లాజా సిబ్బందిని జుట్టు పట్టుకుని కాళ్లతో తన్నుతున్న అమిలినేని సురేంద్రబాబు అనుచరులు

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 25,అన్నమయ్య జిల్లా**
అన్నమయ్య జిల్లాలో అనంతపురం జిల్లా ఎమ్మెల్యే అనుచరులు వీరంగం సృష్టించారు. వాల్మీకిపురం మండలం గండబోయినపల్లె టోల్ గేట్ వద్ద కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరులు వీరంగం సృష్టించారు. తమ వాహనాలుకు టోల్ ఫీజు అడిగారని దౌర్జన్యానికి పాల్పడ్డారు. టోల్ సిబ్బందిపై విచక్షణగా రహితంగా దాడి చేశారు. అడ్డువచ్చిన మహిళా సిబ్బందిని జుట్టుపట్టుకుని పిడిగుద్దులు కురిపించారు. తాము అధికారంలో ఉన్నామని, తమ బండినే ఆపుతారా అంటూ రెచ్చిపోయారు. టోల్ సిబ్బంది, శ్రీలత, మేనేజర్ రవినీ కాళ్ళతో తన్నుతూ విచక్షణా రహితంగా దాడి చేశారు. టోల్ కున్న ఇనుప గేటును కూడా పీకేశారు. అనంతరం రవిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే ఇప్పటి వరకూ టోల్ ప్లాజా సిబ్బంది పోలీసులకు ఫిర్యాదులు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాడి చేసింది టీడీపీ ఎమ్మెల్యే అనుచరులు కాబట్టి కేసు పెట్టకుండా మేనేజ్ చేసి ఉంటారని అంటున్నారు. ఎమ్మెల్యే అనుచరుల దాడిని వైసిపి నేతలు తప్పుబట్టారు. ఇప్పటికైనా కేసు నమోదుచేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవల మెరుగుదలపై కలెక్టర్ కఠిన ఆదేశాలు

**జూన్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం లక్ష్యం - ఎన్టీఆర్ వైద్య సేవలో 80% సాధనకు దిశానిర్దేశం- మౌలిక వసతులు, పరికరాల సమీకరణపై ప్రత్యేక దృష్టి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్యాధికారులకు స్పష్టం చేశారు. శనివారం కర్నూలు మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో మెడికల్ కాలేజ్, జీజీహెచ్‌కు సంబంధించిన సేవలు, అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు.
క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఆక్సిజన్ పైప్‌లైన్, లిఫ్ట్ వంటి పనులను మే 31లోపు పూర్తి చేసి, జూన్ మొదటి వారంలో ప్రారంభోత్సవం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాథాలజీ విభాగానికి అవసరమైన ఆధునిక పరికరాల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విశ్రామ్ సదన్ నిర్మాణానికి వారం రోజుల్లో భూమిపూజ నిర్వహించాలని, కమ్యూనిటీ మెడిసిన్ కార్యక్రమాల కోసం బస్సు కొనుగోలుకు టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఈఎన్టి విభాగంలో సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో అదనపు నియామకాలు చేపట్టినందుకు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు ఎక్కడా వైద్యుల కొరత అనిపించకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. వార్డుల్లో కోతుల సమస్య నివారణకు కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయాలని, వాష్‌రూమ్ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. టాయిలెట్ పనుల పురోగతిపై ప్రతిరోజూ ఫోటోలు పంపాలని సూచించారు. యూరాలజీ, పిడియాట్రిక్ సర్జరీ విభాగాలకు అవసరమైన పరికరాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, సిఎస్ఆర్ కింద వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాల సమీకరణపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
మానసిక వైద్యం, వ్యసన విముక్తి విభాగాల్లో నియామకాలను త్వరగా పూర్తి చేయాలని, మ్యాన్‌హోల్ క్లీనింగ్ యంత్రాల కొనుగోలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
మెడికల్ విద్యార్థుల హాస్టళ్లను పరిశీలించిన కలెక్టర్, ప్లాంటేషన్, నీటి కనెక్షన్లు, శుభ్రత వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద సేవలను విస్తరించి, లక్ష్య సాధనను 80 శాతానికి పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వే వేగవంతానికి కలెక్టర్ ఆదేశాలు

**భూ హక్కుల స్పష్టతకు ఆధునిక సర్వే విధానం**
**మార్చి 2027 నాటికి అన్ని గ్రామాల్లో రీ-సర్వే పూర్తి లక్ష్యం**
**రైతుల భాగస్వామ్యంతో పారదర్శక భూ నమోదు ప్రక్రియ**
**భూ కబ్జాలకు అడ్డుకట్ట వేసే రీ-సర్వే కార్యక్రమం**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో కొనసాగుతున్న రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆర్డీఓలు, తహసీల్దారులు, సర్వేయర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రీ-సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, భూ సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం ద్వారా అధునాతన సాంకేతికతను వినియోగించి రైతులకు స్పష్టమైన భూ హక్కులు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియతో భూ కబ్జాలకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని, ఒకరి భూమి మరొకరి పేరుకు మారే అవకాశాలు ఉండవని స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న భూ వివాదాలు, కబ్జాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. నంద్యాల జిల్లాలో మార్చి 2027 నాటికి అన్ని గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేయాలని ముఖ్యమంత్రివర్యులు ఆదేశించినట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 449 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటివరకు 263 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. పూర్తి చేసిన గ్రామాలలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. ఐదవ విడతలో భాగంగా ఏప్రిల్ 15 నుంచి 30 గ్రామాల్లో రీ-సర్వే ప్రారంభించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రీ-సర్వే గడువులోగా పూర్తి కావాలంటే సర్వే బృందాలు ముందస్తుగా గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, స్టోన్ ప్లాంటేషన్ వంటి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతుల భాగస్వామ్యం లేకుండా ఎట్టి పరిస్థితుల్లో రీ-సర్వే చేయకూడదని, ప్రతి రైతు భూమి రీ-సర్వే పూర్తి కావాలంటే సంబంధిత రైతు మూడుసార్లు ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుందని వివరించారు. అలాగే, ఎక్కడా పట్టా భూములను 22-ఏ కింద చేర్చకూడదని, అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు పలు అంశాలపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి శ్రీరామ మోహన్, ఆర్డీలు, తహసీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా ఉద్యాన శాఖ, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. శనివారం బండి ఆత్మకూరు మండలం, భోజనం గ్రామంలోనీ గ్రామ సచివాలయ ఆవరణలో ఉద్యాన శాఖ అధికారులు, పతాంజలి కంపెనీ ప్రతినిధులు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ పంట సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి బి.హరింద్ర, పతాంజలి డిప్యూటీ మేనేజర్ జి.నాగరాజులు పాల్గొని ఆయిల్ ఫామ్ సాగుతో వచ్చే లాభనష్టాలను క్షుణ్ణంగా వివరించారు. వారితోపాటు పరమటూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రేగటి రాజశేఖర్ రెడ్డి, స్థానిక పంచాయతీ సెక్రెటరీ చంద్రనాయక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ పంటకు లేనివిధంగా ఒక ఆయిల్ ఫామ్ సాగుకు మాత్రమే ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ఒకసారి ఆయిల్ ఫామ్ సాగు చేస్తే 25 నుంచి 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందన్నారు. మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుంచి పంట కోతకు వస్తుందని తెలిపారు. అప్పటివరకు రైతులు మొక్క ఎదుగుదల కోసం మాత్రమే పనిచేయాలన్నారు. ఆలోపు రైతులు ఆదాయం కోల్పోకుండా ఆయిల్ ఫామ్ సాగు చేసిన పొలంలో అంతర పంటలు సాగు



సమావేశానికి హాజరైన రైతులు




మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి హరీంద్ర

చేయవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు సాగులో మెలకువలు నేర్పేందుకు మీ వెంట కంపెనీ తరఫున ఒక ఉద్యోగి కూడా అందుబాటులో ఉండి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ వినియోగం చాలా ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సహించేందుకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రాయితీలను ప్రకటించిందన్నారు. వాటి సబ్సిడీ ప్రయోజనాల గురించి అధికారులు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతుకు ఒక ఎకరాకు 50 మొక్కలు, ఏడాది వయసు గల మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఒక హెక్టార్కుకు రూ పది వేల అయిదు వందల రూపాయల చొప్పున ఆయిల్ పామ్ పంట కాయ ఖర్చులకు అంతర్ పంట సాగు చేసేందుకు అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు సాగు చేసుకుంటే 4 వ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. అప్పటినుంచి సుమారు 25 సంవత్సరాలు పాటు దిగుబడినిస్తుందని తెలిపారు. దీంతో ఒక ఏడాదిలో ఒక ఎకరానికి రూ లక్ష రూపాయల నుండి రూ 1.50 లక్షల వరకు ఆదాయం పొందవచ్చునన్నారు. పంటను సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాలలో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది, ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు అందించగలనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చంద్రనాయక్ గ్రామ రైతులు సుబ్రహ్మణ్యేశ్వర రావు,వి. బాలకృష్ణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది,పిఎఫ్ఎల్ సిబ్బంది, భోజనం గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్
## - రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**రహదారి ప్రమాదాలు ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు**




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కూడళ్ల వద్ద,రద్దీ ప్రదేశాలలో, బ్లాక్ స్పాట్ల వద్ద విజిబుల్ పోలీసింగ్, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

**పోలీసు వారి ముఖ్య సూచనలు**

మైనర్లకు వాహనాలు వద్దు
18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదు. నిబంధన ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు/సంరక్షకులపై చట్టపరమైన చర్యలు తప్పవు.
హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి:ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యం. ఇది ప్రాణాలను కాపాడే భద్రతా కవచం.
వేగం, లోడ్ నియంత్రణ: వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూత్రాన్ని ఎప్పుడూ మరువరాదు. మరియు వాహనాల పరిమితికి మించి వస్తువులను ప్రయాణికులను రవాణా చేయరాదు.
డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదు: మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.
సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు: వాహనాలు నడుపు సందర్భంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ట్రిబుల్ రైడింగ్ చేయరాదు: మోటర్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు ట్రిబుల్ రైడింగ్ చేయడం వలన వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. జీవితం మీది రక్షణ మీ చేతుల్లోనే! అనే విషయాన్ని ఎల్లప్పుడూ మరవరాదని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమాన విధించడం జరిగింది.

# కర్నూలు విద్యార్థుల ప్రతిభ
## ఆర్చరీ కెవియస్ రీజినల్ మీట్‌లో రాణింపు

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని పి.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయ నంబర్1లో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించిన ఆర్చరీ రీజినల్ స్పోర్ట్స్ మీట్2026లో కర్నూల్‌కు చెందిన పి.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో అండర్14 ఇండియన్ రౌండ్ విభాగంలో బి. మాధురి ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను చాటగా, అండర్17 రికర్వ్ విభాగంలో కె. అవంతిక తృతీయ స్థానం కైవసం చేసుకుని పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఇండియన్ రౌండ్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన బి. మాధురి, కేవీఎస్ నేషనల్స్‌కు ఎంపిక కావడం విశేషమని, ఇది పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ పాయల్ ప్రియదర్శిని పేర్కొన్నారు. విద్యార్థుల ఈ విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బాదల్ శోకేన్ మరియు స్పోర్ట్స్ కోచ్ రాజును ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో పాటు నిరంతర సాధన వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# రావణ వాహనంపై శివపార్వతులు

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 25 రిపబ్లిక్ న్యూస్**



పట్టణంలోని అభీష్టత మృత్యుంజయ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శివపార్వతులు రావణుడు పై ఊరేగారు. ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు శివకుమార్ స్వామి మహేష్ల ఆధ్వర్యంలో స్వామివారికి విషెస్ అభిషేకం అలంకరణ గమనించారు రాత్రి వినాయక స్వామి సమేత శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను రావన వాహనంపై ఉంచి భక్తులకు దర్శనం ఇప్పించారు. వాహన సేవకు సజ్జన కులస్తులు ఉభయ దారులుగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయము వాహనాలను వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

# పోయిన సొత్తు లభ్యం

## రాజనాలబండ స్వామికి ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 25 రిపబ్లిక్ న్యూస్**



దొంగలించబడ్డ సుత్తు స్వాధీనం కావడంతో స్వామివారి మహిమగా భావించిన భక్తులు విశేష పూజలు నిర్వహించారు టిటిడి అధికారుల కథనం మేరకు... చౌడేపల్లి మండలం కాకి పేరి పంచాయతీ పెద్దగుర్నిగుంటకు చెందిన రామయ్య యొక్క దాదాపు 25 గ్రాముల బంగారం ఇంట్లో ఉంచి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు. దీంతో అనుమానితులను రాజనాలబండకు వారు పిలిచారు తొలుత స్వామి వారి ఆలయానికి వచ్చి మహిమలు తెలుసుకొని అందరూ వెళ్లారు.వాయిదా పడ్డ తర్వాత ఈ శనివారం రావాలని అనుమానితులను కోరారు అయితే ఉదయం తెల్లవారుజామునే తమ ఇంటి ముందు సొత్తును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారని దీంతో స్వామివారి మహిమగా రామయ్య కుటుంబ సభ్యులతో వచ్చి సొత్తును అక్కడ ఉంచి పూజ చేసి అనంతరం టిటిడి అధికారులు ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి వారికి సొత్తును అందించారు అనంతరం ప్రసన్న ఆంజనేయస్వామి లక్ష్మీనరసింహస్వామి లను పూజించారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలు సజావుగా పూర్తి



**అనంతపురం ఏప్రిల్ 25,(రిపబ్లిక్ న్యూస్)**జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఏపీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రవేశ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తయ్యాయని జిల్లా సమన్వయకర్త, ఏపీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. మొత్తం 27 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆమె పేర్కొన్నారు.

**పరీక్షలు సాఫీగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా అధికారులు**

ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించిన వసతులను సమీక్షించినట్లు తెలిపారు. తరగతులు 5, 6, 7, 8లకు మొత్తం 2739 మంది విద్యార్థులు హాజరుకాగా, జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షలకు 5609 మంది, డిగ్రీ కళాశాల ప్రవేశానికి 63 మంది హాజరైనట్లు వివరించారు.పరీక్షలు సాఫీగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ సిబ్బంది, మీడియా ప్రతినిధులకు స్వాతి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం తెచ్చిన తంట

**- పెట్రోల్ బంకుల దగ్గర,ఏటిఎం సెంటర్ ల దగ్గర ప్రజల పాట్లు అన్నీ ఇన్నీ కావు - గృహాలలో గ్యాస్ సిలిండర్లు అలస్యమై బేంబేలెత్తుతున్న ప్రజలు!**

బుగ్గన మధుసూదన్ రెడ్డి సామాజిక విశ్లేషకుడు

**బేతంచర్ల ప్రతినిధి, ఏప్రిల్ 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రపంచ దేశాల నేతల యుద్ధ పిపాసను వదులుకొని శాంతి కాముఖులుగా మారే కాలం అసన్నమైంది – లేకపోతే ప్రపంచదేశాల ప్రజల అగ్రవేశాలకు గురికాక తప్పదు, ఏ ఏ దేశాల మధ్య యుద్ధం జరిగిన మొదటగా ప్రభావం అనేది సామాన్య ప్రజల జీవితాలపై పడుతుంది.ఇప్పుడు అదే కథ పునరావృతమై ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధం దాటికి దేశవ్యాప్తంగా కూడా ఒకవైపు పెట్రోల్, డీజిల్ బ్యాంకుల దగ్గర పెట్రోల్,డీజల్ దొరక్క,మరో వైపు ఏటిఎం సెంటర్ల దగ్గర మనీ స్టాక్ లేక ప్రజలు తెగ ఇబ్బంది పడుతున్నారు.ఎందుకంటే సామాన్యుల రోజువారి జీవితాలలో ఏటిఎంలు ప్రధాన పాత్ర పోషిస్తూ ఉంటాయి.ఎలాగంటే జీతాల దగ్గర నుంచి,ఎవరైనా వారికి డబ్బులు ఇవ్వాలన్న ఏటిఎం లనే ఆశ్రయిస్తుండటం ఓ షరా మాములు అయిన విషయంగా మారిపోయింది.ఇక గృహల్లో అయితే గృహిణులకు గ్యాస్ సిలిండర్ల రాక ఓ గగన కుసుమంగా మారి వారు గత్యంతరం లేక కట్టేల, కరెంటు పొయ్యి వంటి ప్రత్యామయ మార్గాలను వెదుకుంటున్నారు.ఇలా దేశ,ప్రపంచవ్యాప్తంగా అశేష ప్రజలు ఇంతగా సమస్యల సుడిగుండంలో చిక్కుకుపోవడానికి ప్రధాన కారణం యుద్ధం.యుద్ధం ఎప్పుడు వచ్చిన అందువల్ల వినాశకమే తప్ప ప్రజలకు ఒరిగేది ఏమి ఉండదు.కేవలం అధిపత్యం




కోసం,తమ మాటనే చెల్లాలనే దురహంకారం,ప్రపంచ దేశాలపై తమ పెత్తనం చెలాయించాలనే నియంత స్వభావంతో కూడిన వైఖరి,ఆరునూరైన తమ మాటే నెగ్గాలనే పంతం,నేను చెప్పినట్లే వినాలనే మంకు పట్టు,మాకు ఆయుధ సంపత్తి,అంగ,అర్ధ బలం ఎక్కువ మేము ఏమి చేసిన చెల్లుతుందనే పొగరుబోతు తనం వెరసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయా దేశాల ప్రజలు తీవ్ర గడ్డు పరిస్థితి ఎదుర్కొంటూ పెట్రోల్,డీజిల్,గ్యాస్, ఏటిఎం సెంటర్ల దగ్గర డబ్బుల కోసం పడిగాపులు కాసే పరిస్థితి ఉత్పన్నం అయ్యింది,దాపురించింది.ఏదిఏమైన ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధం ప్రపంచంలోని అయా దేశాల ప్రజల పాలిట బ్రహ్మరాక్షసిగా తయారై పట్టిపీడిస్తున్నది అనే మాట సత్యదూరం కాదు.ఇలా ప్రజల జీవితాలతో ఆటలాడుకునే యుద్ధ పైశాచికత్వానికి అలవాటుపడ్డ అయా దేశాల నేతలు ఏమో యుద్ధం జరుగుతున్నప్పుడు బుల్లెట్ ప్రూఫ్ బంకర్లలలో, భవనాలలో అత్యంత సురక్షితంగా దాక్కొని తమ పని కాస్త కానిస్తూ ఉపన్యాసాలు ఇస్తుంటారు.ఇక బయట వుండే ప్రజలు ఏమో యుద్ధ ప్రభావం వల్ల తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని జీవిస్తూ,రోజులు దొర్లిస్తూ,ఎప్పుడు ఈ మాయదారి యుద్ధం తమ ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడుతుందోనని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతూ వుంటారు.ఏమైనా ప్రపంచ దేశాల ప్రజలకు ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధం ఒక శనిలా దాపురించి,వారి అమూల్యమైన జీవితాలను అల్లకల్లోలం చేయడంతో పాటు వారందరిని పీకలలోతుల కష్టాల్లో ముంచేత్తి వారి జీవితాలను అశాంతిమయం చేస్తున్నది అనే మాట సత్యదూరం కాదు.యుద్ధం అనే రాక్షసక్రీడకు చరమగీతం పాడి – శాంతిని నెలకొల్పేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి యొక్క ప్రజానీకం, మానవతావాదులు, మేధావివర్గాలు అవిరళకృషి చేయాల్సిన గురుతర బాధ్యత ఎంతైనా ఉంది.ప్రపంచ శాంతి వర్ధిల్లాలి – యుద్ధనరమేధాన్ని కుక్కటివ్రేళ్ళతో సహా పేకలించాలి

# చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాల సందర్శన




**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 25 రిపబ్లిక్ న్యూస్**

చక్కనించి సంపాదన తయారు చేసే కేంద్రాలను చౌడేపల్లి డి వై ఎంపీడీవో గఫూర్ పరిసరించారు మండలంలోని పలికిదొన సమీపంలో ఏర్పాటు చేసిన షెడ్లను సందర్శించారు అందులో వర్మీ కంపోస్ట్ ఎలా తయారు చేయాలి అన్న అంశంపై గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ ఇచ్చారు ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తలను సేకరించుకొని నేరుగా షెడ్డు నందు ఉంచాలి అన్నారు. తడి చెత్తను వర్మీకం పోస్ట్ సేంద్రియ ఎరువుగా తయారు చేసే విధంగా గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కార్యదర్శి సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిడిఓ పంచాయతీ కార్యదర్శి గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# బొమ్మ వరంలో 5వ విడత రి సర్వే,

## - యామినీ రెడ్డి.




**ఓబులవారిపల్లి ఏప్రిల్ 25 రిపబ్లిక్ న్యూస్.**





ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరం గ్రామంలో 5వ విడత భూ రీ సర్వే కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగినది, ఈ ఐదవ విడత భూ సర్వే స్థానిక వీఆర్వో అంబారపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ యామినీ రెడ్డి పాల్గొన్నారు, ఆమెతో పాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి, మండల సర్వేయర్ నాగలక్ష్మి, సచివాలయం గ్రామ సర్వేయర్ గంగాధర్ కార్యక్రమంలో పాల్గొన్నారు, మండల తాసిల్దార్ యామిని రెడ్డి మాట్లాడుతూ ఐదవ విడత భూ రీ సర్వే కార్యక్రమం బొమ్మవరం లో సోమవారం నుండి నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని బొమ్మ వరం రెవిన్యూ గ్రామంలో ఉన్న రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా ఆమె సభకు హాజరైన రైతుల నిర్దేశించి సూచించారు, భూ రీ సర్వే ప్రోగ్రాం లో రైతులకు మండల మరియు గ్రామ సర్వేయర్లు, బొమ్మ వరం వీఆర్వో అంబారపు శ్రీనివాసులు, స్థానిక వీఆర్ఏ అందుబాటులో ఉంటారని వారి సేవలను మీరు మీ భూములు ఈ రిసర్వే లొ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు, తద్వారా మీ భూముల సరిహద్దులు భూ రికార్డులు అన్ని భద్రంగా ఉంటాయని ఆమె తెలియజేశారు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ బొమ్మ వరం గ్రామంలోని రైతులు భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ రీ సర్వేలో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చి మీ యొక్క భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యామినిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి, మండల సర్వేయర్ నాగలక్ష్మి, బొమ్మ వరం వీఆర్వో అంబర్పు శ్రీనివాసులు, బొమ్మ వరం వీఆర్ఏ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు బొమ్మల రాజు సుబ్బరాజు రైతులు గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ

## 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచాన్ని శాసిస్తాం : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

## ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1ను శ్రీహరికోటకు జెండా ఊపి పంపిన సీఎం

**హైదరాబాద్ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):**




దేశంలో ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ అవతరించనుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ తయారు చేసిన భారతదేశపు తొలి ప్రయివేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్–1ను శనివారం ఆయన ప్రారంభించారు. హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరో స్పేస్ పార్క్‌లోని మ్యాక్స్–క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. ప్రీ ఫ్లైట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకుని తదుపరి ప్రయోగం కోసం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ఏరోస్పేస్ రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకు వెళ్లేందుకు భారతదేశపు మొట్టమొదటి ప్రయివేట్ ఆర్బిటల్ రాకెట్‌ను హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం ఏరోస్పేస్ రంగంలో రాష్ట్రాభివృద్ధికి ఇదొక మైలురాయని అభివర్ణించారు. స్కైరూట్ సంస్థ 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించిందనీ, అయితే ఇంత తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం హర్షణీయమని అన్నారు. ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజాలు రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నాయని గుర్తు చేశారు. 2047 నాటికి ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ ప్రపంచాన్ని శాసించే దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2023–24, 2024–25 మధ్యలో దేశంలోనే ఇంజినీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9 శాతం అత్యధిక వృద్ధిని నమోదు చేసిందన్నారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం అవసరాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. అందుకు అవసరమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకనుగుణంగా ప్రతిభావంతులకు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) త్వరలో ఉన్నతీకరించబడనున్న పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఆయన వివరించారు. స్కైరూట్ సంస్థ తమకు అవసరయ్యే నిపుణుల కోసం హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఉన్న ఏటీసీని సందర్శించాల్సిందిగా సీఎం ఈ సందర్భంగా ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సమగ్ర ప్రణాళికను రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్‌రెడ్డి, స్కైరూట్ సహ వ్యవస్థాపకుడు నాగ భరత్ డాకా తదితరులు పాల్గొన్నారు.

**స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేస్తాం : స్కైరూట్**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ, కోఫౌండర్ పవన్ కుమార్ చందన తెలిపారు. స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా తమకు అవసరమైన ప్రతిభావంతులు దొరకడం సుగమం అవుతుందని అన్నారు. పరిశ్రమలుగా తాము ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నైపుణ్యత, శిక్షణే అని ఆయన చెప్పారు.

# వదువరులను ఆశీర్వదించిన అరవ శ్రీధర్.



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 25 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం జీవి పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లా వెంకటసుబ్బయ్య కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు శనివారం హాజరై వధూవరులను రాష్ట్ర ప్రభుత్వ విప్ జనసేన పార్టీ రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆశీర్వదించారు వారికి బెస్ట్ విషెస్ తెలియజేశారు , వధూవరులు పుల్లంపేట మండలం రంగం పల్లె గ్రామానికి చెందినవారు వధువు పల్లవి వరుడు చంగల్రాయుడు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ వెంట కార్యక్రమంలో ఉన్నారుపుల్లంపేట మండలం, రంగంపల్లి గొల్లపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీమతి ముత్యాల జయమ్మ & శ్రీ ముత్యాల నాగేశ్వరరావు గార్ల కుమార్తె పల్లవి మరియు చంగల్ రాయుడు గారి వివాహ రిసెప్షన్ ఓబులువారిపల్లి మండలం వెంకటాపురం పల్లా వెంకటసుబ్బయ్య ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమంకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ గారు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాంచజన్యం పూరించిన కవిత

ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి



ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగుణంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

--------------

# పోలవరం ద్వారా గోదావరి జలాల తరలింపు

### ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

### అనకాపల్లి పరిశ్రమలకు ఇదే ఆధారం

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

కాకినాడ, ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):

ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా అక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులనూ మంత్రి నిమ్మల పర్యవేక్షించారు. అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పోలవరం ఎల్ఎంసీ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీలను మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో



సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు గోదావరి జలాలు కీలకమన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా ఈ నీటిని అందిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ గత ప్రభుత్వం కక్ష్య కట్టిందని మండిపడ్డారు. పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు నాడు జగన్ గండికొట్టారని మంత్రి నిమ్మల ఆగ్రహించారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తే, రెండో ప్రాధాన్యతగా లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు పూర్తి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 76 శాతం పూర్తి చేశామన్నారు. కుమ్మరిలోవలోని 472 కుటుంబాలకు తమ ప్రభుత్వం రూ.30.38 కోట్ల పరిహారం అందించినట్లు వెల్లడించారు. పోలవరం ఎడమ కాలువ మొదటి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండి 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని నిమ్మల తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగునీటి సౌకర్యం లభిస్తుందన్నారు. పాయకారావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

### ఈగిల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు -ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

అమరావతి, ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అతి త్వరలో ఈగల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం ఈగల్ వింగ్‌ను ప్రతిష్టాత్మకంగా




ఏర్పాటు చేశామన్నారు. పని తీరుతో ఈగల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈగల్‌ను ప్రీమియర్ ఆర్గనైజేషన్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. గంజాయి పెంపకం, ఉత్పత్తిను నిరోధించేందుకు.. అలాగే ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్) అమలు చేయడంలో ఈగల్ ముందుందని వివరించారు. గతంలో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ తరహాలోనే ఈగల్ కూడా బాగా రాణిస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు జీరో చేయగలిగారని చెప్పారు. భవిష్యత్తులో ఈగల్ టీం మరింత యాక్టివ్‌గా పని చేస్తుందని పేర్కొన్నారు. డ్రోన్లు, శాటిలైట్లతో గంజాయి నిర్మూలన చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ఫోకస్ పెడుతున్నామని ఏపీ డీజీపీ తెలిపారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. డ్రగ్స్, గంజాయిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎందుకు వినియోగిస్తున్నారనే కోణంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మొదటి దశలో 10 వేల టెస్టింగ్ కిట్స్ వినియోగించామన్నారు. అలాగే డ్రగ్స్ వినియోగించే వారు.. పేమెంట్స్ ఎలా చేస్తున్నారు? ఎక్కడ నుంచి వాటిని తీసుకు వస్తున్నారు? అనే విషయాలను కూడా పరిశీలిస్తున్నామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈగల్ చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటర్ స్టేట్ డ్రగ్ నెట్ వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. 13 కొత్త ఎన్‌డీపీఎస్ కోర్టుల ఏర్పాటుపై ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు వేల డ్రగ్స్ కేసులు ఉన్నాయని.. అవి ట్రయిల్‌లో ఉన్నాయని గణాంకాలతో సహా డీజీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐ.జి రవికృష్ణతోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

### రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు -ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా, ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):

ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్టాల్లోన్రూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని



జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించదని అమిత్ షా హామీనిచ్చారు.

-----------------

# గుండె ఆరోగ్యానికి అత్యంత కీలకం విటమిన్ ఇ...




ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):

శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో విటమిన్ ఇ ఒకటి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, చర్మ సౌందర్యాన్ని కాపాడటంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కండరాల బలానికి కూడా ఇది ఎంతగానో దోహదపడుతుంది.

విటమిన్ ఇ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారించి, వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది. అందుకే ఆరోగ్య నిపుణులు విటమిన్ ఇ అధికంగా ఉండే ఆహారాలను రోజూ తీసుకోవాలని సూచిస్తున్నారు.

మనకు రోజూ లభించే పలు ఆహార పదార్థాలలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా బాదం, పొద్దుతిరుగుడు గింజలు, పల్లీల నుంచి తీసిన పీనట్ బటర్‌లో ఇది అధిక మోతాదులో లభిస్తుంది. ఇవి చర్మాన్ని మెరిసేలా చేసి గుండెను బలంగా ఉంచుతాయి. అలాగే, ఆకుకూరల్లో ఒకటైన పాలకూర, బ్రోకోలీ కూడా విటమిన్ ఇకి మంచి మూలాలు. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి.పండ్ల విషయానికొస్తే కివీ, అవకాడోలలో విటమిన్ ఇ లభిస్తుంది. వంట నూనెలైన సన్‌ఫ్లవర్ ఆయిల్, ఆలివ్ నూనెలో కూడా ఈ విటమిన్ సమృద్ధిగా ఉండి శరీర కణాలను రక్షిస్తుంది. ఈ ఆహారాలను మన రోజువారీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా విటమిన్ ఇ లోపాన్ని అధిగమించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# అనుమతుల్లేకుండా అడ్మిషన్ల దందా

## కర్నూలులో రెజోనెన్స్ సంచలనం

**మోసపూరిత ప్రచారాలతో తల్లిదండ్రులపై భారం**

**నోటీసులు పట్టించుకోని యాజమాన్యం,**

**- అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్న దృశ్యాలు కర్నూలులో ఆందోళన కలిగిస్తున్నాయి. "రెజోనెన్స్" పేరుతో నడుస్తున్న విద్యాసంస్థలపై వెలువడుతున్న ఆరోపణలు ఈ పరిస్థితికి ప్రతీకగా నిలుస్తున్నాయి. అధికారిక అనుమతులు లేకుండానే స్కూల్, జూనియర్ కాలేజీ పేరుతో అడ్మిషన్లు చేపట్టి, తల్లిదండ్రులను మభ్యపెట్టి భారీ ఫీజులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అనుమతుల్లేకుండానే కార్యకలాపాలు

విద్యాశాఖ అనుమతులు పొందకుండానే నగరంలో అడ్మిషన్లు ప్రారంభించడం వివాదానికి దారితీసింది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో స్కూల్, గాయత్రి ఎస్టేట్‌లోని ప్రైవేట్ భవనంలో కాలేజీ నిర్వహిస్తామని ప్రచారం చేస్తూ, అధికారిక అనుమతులు రాకముందే కార్యకలాపాలు కొనసాగించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు చెబుతున్నారు.

### ఆకర్షణల వల మోసపూరిత ప్రచారం

దేశవ్యాప్తంగా బ్రాంచీలు ఉన్నాయని, టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమవారని ప్రచారం చేస్తూ భారీ మార్కెటింగ్ చేపట్టినట్లు సమాచారం. హోర్డింగులు, వాల్ పోస్టర్లు, సోషల్ మీడియా ప్రచారాలతో "సీట్లు తక్కువే మిగిలాయి" అంటూ తల్లిదండ్రుల్లో అత్యవసరత సృష్టించి అడ్మిషన్లు పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

### నోటీసులను పట్టించుకోని యాజమాన్యం

విద్యాశాఖ, ఇంటర్ బోర్డు అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ యాజమాన్యం స్పందించలేదని తెలుస్తోంది. అడ్మిషన్లు నిలిపివేయాలని ఇచ్చిన ఆదేశాలు, షోకాజ్ నోటీసులు కూడా పట్టించుకోకుండా కార్యకలాపాలు కొనసాగించడం అధికార వ్యవస్థకు సవాల్‌గా మారింది.

### మౌలిక వసతుల లోపాలు

సెట్‌బ్యాక్ నిబంధనల ఉల్లంఘన, అగ్నిమాపక భద్రతా లోపాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు ఈ సంస్థలపై ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. విద్యాహక్కు చట్టం అమలులో కూడా లోపాలు ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### అధికారుల నిర్లక్ష్యం?

ఫిర్యాదులు వచ్చినప్పటికీ స్పందన లేకపోవడం, "తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు లేవు" అనే కారణం చూపడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో కొంతమంది అధికారుల పాత్రపై కూడా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### విద్యార్థి సంఘాల ఆందోళనలు

అనధికారిక విద్యాసంస్థలపై ఇప్పటికే విద్యార్థి సంఘాలు నిరసనలు చేపట్టాయి. ధర్నాలు, ఫిర్యాదుల ద్వారా ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.




### ప్రజల డిమాండ్

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు. అక్రమంగా నడుస్తున్న సంస్థలను మూసివేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.
కర్నూలులో చోటుచేసుకున్న ఈ వివాదం ఒకే సంస్థకు పరిమితం కాకుండా మొత్తం విద్యా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతోంది. నియంత్రణలో వైఫల్యం, అవినీతి ఆరోపణలు, వ్యాపార ధోరణి కలిసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు ఎలా ప్రమాదంలో పడుతుందో ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది.
ఇప్పుడు ప్రశ్న ఒక్కటే అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా? లేక ఇలాంటి అక్రమాలకు మార్గం సుగమం చేస్తారా?

## మున్సిపల్ శానిటేషన్ వర్కర్ సురేష్ మృతికి నివాళులర్పించిన ఏఐటియుసి నేతలు

**.సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలి- సురేష్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.**

**.50 లక్షలు సహాయం తక్షణమే ప్రకటించాలి**

**మృతి చెందిన సురేష్ కుటుంబానికి న్యాయం చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతాం**

**మున్సిపల్ అధికారులను హెచ్చరించినఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య**



**నంద్యాల ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్ సురేష్ అకాల మృతికి గోస్పాడు గ్రామంలో స్వగృహం నందు ఏఐటిసి నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.శ్రీనివాసులు, ధనుంజయ్ ఏఐటియుసి నంద్యాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాం, కార్యవర్గ సభ్యులు రంజిత్, ప్రతాప్, మస్తాన్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఏఐటియుసి అండగా ఉంటుందని మృతి చెందిన సురేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,సురేష్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సురేష్ కుటుంబానికి నంద్యాల పట్టణంలో ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య అధికారులను ప్రభుత్వం యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

## అక్రమ ఇంధన రవాణాపై దాడులు

**300 లీటర్ల డీజిల్, పెట్రోలు స్వాధీనం ఇద్దరిపై చర్యలు ప్రారంభం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
కర్నూలు జిల్లాలో అనధికారికంగా రవాణా చేయబడుతున్న పెట్రోలు, డీజిల్ అక్రమ రవాణాలను అరికట్టేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఈరోజు ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామం వద్ద నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో భారీగా ఇంధనం స్వాధీనం చేసుకున్నారు.సమాచారం అందిన వెంటనే తహసిల్దారు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా, రంగన్న అనే వ్యక్తి వద్ద రెండు డ్రమ్ముల్లో సుమారు 150 లీటర్ల డీజిల్, 150 లీటర్ల పెట్రోలు అనధికారికంగా నిల్వ ఉంచి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ ఇంధనాన్ని స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.అలాగే మరో ఘటనలో, ఒక వ్యక్తి ఆటోలో ఐదు క్యాన్లలో (ప్రతి క్యాన్‌లో 20 లీటర్లు) పెట్రోల్‌ను అక్రమంగా తరలిస్తున్న సమయంలో అధికారులు దాడి చేసి ఆ ఇంధనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.అధికారులు తెలిపారు ఇలాంటి అనధికారిక ఇంధన విక్రయాలు ప్రజల భద్రతకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయని, అలాగే చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,అనుమానాస్పద ఇంధన విక్రయాలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## చెత్త రహిత నంద్యాల లక్ష్యంగా అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

**స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాల పర్యటనకు జిల్లాలో సన్నద్ధత**

**పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశాలు**

**జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంక్ సాధనపై దృష్టి**

**ప్లాస్టిక్ వినియోగంపై కఠిన నియంత్రణ అవసరం**

**ప్రతి మున్సిపాలిటీ ఆదర్శంగా మారాలన్న లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లాను చెత్త రహితంగా మార్చేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణపై కేంద్ర స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు పర్యటించనున్నాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని మున్సిపాలిటీలలో పర్యవేక్షణ ప్రారంభమైందని, ఈనెల 27న మరిన్ని మున్సిపాలిటీలను సందర్శించనున్నట్లు చెప్పారు. నంద్యాల జిల్లాకు మే 25లోపు ఈ బృందాలు రానున్నందున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ కాలువలు, ప్రజా మరుగుదొడ్లు, పార్కులు, క్రీడా మైదానాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని చెప్పారు. గతంలో నంద్యాల మున్సిపాలిటీ జాతీయ స్థాయిలో 665వ ర్యాంక్ సాధించిందని, ఈసారి మరింత మెరుగైన స్థానం సాధించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ర్యాంక్ సాధించి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వర్ణఆంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక థీమ్‌తో పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతతో పాటు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ఇంటింటి చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా, చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని ప్రజలకు సూచించారు. డంపర్ బిన్స్ చుట్టూ చెత్త వేయడం వల్ల పర్యావరణానికి, మూగజీవులకు హాని కలుగుతుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపాలిటీలో పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే పారవేయాలని సూచించారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, ప్లాస్టిక్ కవర్లు మూగజీవాల ఆరోగ్యానికి తీవ్రమైన హానికరమని వివరించారు. హోటళ్లకు వెళ్లేటప్పుడు స్టీల్ క్యారియర్లు తీసుకెళ్లి ఆహారం తెచ్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల పట్టణంలోని బ్రిడ్జిల వద్ద చెత్త కాలువల్లో పడకుండా రక్షణ చర్యలు చేపట్టి, మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాటిపై అవగాహన కల్పించే నినాదాలు రాసి, పూల మొక్కలు నాటడం ద్వారా ఆ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంద్యాల పట్టణం మెరుగైన ర్యాంక్ సాధించడం లక్ష్యంగా ఇప్పటి నుంచే అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెన్సస్ అవగాహనకు నంద్యాలలో 5కే రన్

**టీ-షర్ట్ ఆవిష్కరణతో ప్రారంభమైన సెన్సస్ ఔట్‌రీచ్ కార్యక్రమం**

**టెక్కే మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు 5కే రన్**

**యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**జనాభా గణనపై చైతన్యం కోసం ప్రత్యేక కార్యక్రమం**

**ఆదివారం ఉదయం 7:30కు సెన్సస్ రన్ ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్):**
జనాభా గణనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో ఆదివారం ఉదయం 7:30 గంటలకు నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో సెన్సస్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న 5 కే రన్ కార్యక్రమానికి సంబంధించిన టీ-షర్ట్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెన్సస్ ప్రక్రియ ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేసేందుకు ఈ కార్యక్రమం ముఖ్య వేదికగా నిలుస్తుందని చెప్పారు. ఆదివారం ఉదయం 7:30 గంటలకు నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు 5 కే రన్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ బృందాలతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇది ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమమని, ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. ఈ టీ-షర్ట్ ఆవిష్కరణలో డిఆర్ఓ రామునాయక్, మునిసిపల్ కమీషనర్ శేషన్న, ఆర్డీఓ విశ్వనాథ్, కలెక్టరేట్ ఏఓ శుభాకర్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**అపోహలకు లోనుకావద్దు -అవసరానికి మించి నిల్వ చేయొద్దు: కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరిక**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై ఎటువంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు.
శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్‌తో కలిసి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.
జిల్లాలో మొత్తం 166 పెట్రోల్ బంకులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, అవి బిపిసిఎల్, హెచ్‌పి, ఐఓసీఎల్, జియో, నయారా వంటి ప్రధాన కంపెనీలకు చెందినవని తెలిపారు. రోజుకు సగటున 2,36,000 లీటర్ల పెట్రోల్ వినియోగం జరుగుతుండగా, ప్రస్తుతం 7 లక్షల లీటర్ల నిల్వ ఉందని చెప్పారు. అదనంగా ట్రాన్సిట్‌లో 6,39,000 లీటర్లు ఉండటంతో మొత్తం 13,19,439 లీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉందని వెల్లడించారు. ఈ నిల్వలతో 67 రోజుల పాటు సరఫరా కొనసాగించవచ్చని వివరించారు.
డీజిల్ విషయంలో కూడా ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. రోజుకు 3,16,848 లీటర్ల డీజిల్ వినియోగం ఉండగా, ప్రస్తుతం 5,65,000 లీటర్ల నిల్వతో పాటు ట్రాన్సిట్‌లో 5,06,564 లీటర్లు ఉన్నాయని చెప్పారు. మొత్తం కలిపి సుమారు 11 లక్షల లీటర్ల డీజిల్ అందుబాటులో ఉండటంతో 4 రోజుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.
అయితే, అపోహల కారణంగా ప్రజలు అధికంగా పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల జిల్లాలోని 166 బంకుల్లో 32 బంకులు తాత్కాలికంగా డ్రై అవుట్ అయ్యాయని పేర్కొన్నారు. ధరలు పెరుగుతాయనే వదంతులు పూర్తిగా అసత్యమని, ప్రస్తుతం పెట్రోల్ ధర సుమారు రూ.109, డీజిల్ ధర రూ.97 వద్ద సాధారణంగానే విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు.
అపోహలు నమ్మవద్దు: కలెక్టర్ విజ్ఞప్తి
ప్రజలు అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దని, క్యాన్లు, బ్యారెల్స్‌లో నిల్వ చేసుకోవడం వల్ల నిజంగా అవసరమైన వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని కలెక్టర్ హెచ్చరించారు.
జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని మరోసారి స్పష్టం చేస్తూ ప్రజలు భయపడవద్దని కోరారు.
బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు
పెట్రోల్, డీజిల్‌ను బ్లాక్‌లో విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com